## సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

చిన్నమండెం, డిసెంబర్ 16 ప్రబాతవార్త:



అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోరెడ్డిగారిపల్లెలోని ఆయన నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు భూసమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నందున ప్రతి మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యలను ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేయడం జరిగింది.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 17 డిసెంబర్ 2024




## మండల సమస్యలపై మంత్రి దృష్టికి

నిమ్మనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :



అన్నమయ్యజిల్లా మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండల టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్యజిల్లా కేంద్రమైన రాయచోటిలోని రాష్ట్ర రవాణశాఖామంత్రి మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డితో కలసి మండలంలోని స్థానిక సమస్యలతో పాటు ఇటీవల జరిగిన తాగునీటిసంఘ ఎన్నికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ చిన్నబాబుతో పాటు నూతనంగా బాహుదా ప్రాజెక్టు మొదటి టీసి అభ్యర్థి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పారిజాత మల్లికార్జున, పార్లమెంటు బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, నిమ్మనపల్లె సర్పంచ్ మల్లప్ప, మండలపార్టీ అధ్యక్షులు రమణ, నాయకులు చెంద్రాయుడు, విజయ్, చిన్నబాబు కలరు.

# రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

రాయచోటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



నియోజకవర్గంలో రెవిన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భూ సమస్యలను రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్య గురించి వారికి క్లియర్ గా తెలియజేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో విఆర్వో స్థాయి నుంచి తాసిల్దార్ వరకు రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను ఆర్డిఓ, జాయింట్ కలెక్టర్ లకు తెలియజేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

## విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి



చిన్నమండెం, డిసెంబర్ 16 ప్రబాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. నీటి సమస్య తీర్చడానికి ఇటీవల మంత్రి అధ్వర్యంలో వేసిన బోర్‌కు నూతన మోటారు బిగించారు. దానిని మంత్రి ప్రారంభించి శాశ్వత నీటి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను తమ కన్నబిడ్డల్లా చూసుకొని మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలర ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, తదితర సమస్యలపై మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

## నేడు మంత్రి రాక

సంబేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



నేడు సంబేపల్లి మండలంలో రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం మండలంలో పర్యటించనున్నారు మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సులో రాష్ట్ర మంత్రి పాల్గొంటారని మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి తెలిపారు రెవెన్యూ సదస్సుకు శెట్టిపల్లి గ్రామంలోని సమస్యలు ఉన్న రైతులు సదస్సులో మీ సమస్యను అర్జీ రూపంలో అధికారులకు అందజేస్తేమీ సమస్యలకు పరిష్కారం చేస్తారని ఆయన తెలిపారు.

## వైష్ణవాలయాల్లో ఘనంగా మొదలైన ధనుర్మాస పూజలు

- సూర్యోదయాత్పూర్వమే అభిషేకాలు.. ప్రత్యేక పూజలు.. ప్రసాద వినియోగం
- వేదాలు..ఉపనిషత్తులతో నిండి రామాయణ..భాగవత సన్నివేశాలతో నిక్షిప్తమై ఐదో వేదంగా తిరుప్పావై ..!

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



అన్నమయ్య జిలా ్ల చారిత్రాత్మక పురు షులకు, ఆధ్యాత్మిక ప్రాశస్త్యము కలిగిన వైష్ణవాలయాలకు ప్రసిద్ధి చెందింది. కలి యుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని ప్రియ భక్తుడు అన్నమాచార్యులు మొదలు, 11 వ శతాబ్దానికి చెందిన నందలూరు శ్రీ సౌమ్యనాధస్వామి ఆలయాలకు పుట్టినిల్లుగా వెలుగొ ందుతుంది అన్నమయ్య జిల్లా. ఇక్కడ వాడవాడలో శ్రీరామాలయాలున్నాయి. మానవులకు ఒక సంవత్సరం దేవతలకు ఒకరోజు అంటారు. ఈ లెక్కన ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబదుతోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుండి దక్షిణాయణం ప్రారంభం అనగా ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం ఇక్కడి నుండి ఉత్తరాయణం అనగా.. పగలుగా భావన. ఇలా భావించినప్పుడు దక్షిణాయనమునకు చివరిది ఉత్తరాయణ మునకు ముందుదేదే ధనుర్మాసం. ఈ ధనుర్మాసం సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుండే జిల్లా లోని వైష్ణవాలయాల్లో ఘనంగా ధనుర్మాస పూజలు మొదలయ్యాయి. వాడవాడలో శ్రీరామాలయాలు వెలసి ఉండడంతో ధనుర్మాస పూజలు పలు రామాలయాల్లో, ఆంజనేయస్వామి, ఇతర అన్ని వైష్ణవాల యాల్లో మొదలయ్యాయి. ధనుర్మాస పూజల్లో భాగంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు సూర్యోదయా త్పూర్వమే పూర్తి చేసి భక్తులకు ప్రసాద వినియోగం జరిపారు. ధనుర్మాసంతో ముడిపడ్డ గోదాదేవి ఆం డాల్ అమ్మవారు, శ్రీ రంగనాధుడి అకాంక్షల మేరకు జ్యోతిలా మారి ఆయన్ను చేరిన పరమ భక్తురాలు. ఆమె 30 పాశురాలు రాసి, పాడి భక్తుల కోరికలు తీర్చడానికి తిరుప్పావై పేరిట భక్తులకు ధారపోసింది. తిరుప్పావై అంటే ఎమిటన్నది చాలా మందికి తెలియదు. తిరుప్పావే అంటే కేవలం 30 పాటలే కదా అని అనుకోకూడదని వేద పండితులు పేర్కొంటున్నారు. వినేందుకు పైపైకి ఒక కృష్ణ గోపికల కథగా అ నిపిస్తుంది. ఒక దూది పువ్వును విప్పుతూ పోతే ఎలా విస్తరించగలదో తిరుప్పావై ఒక్కో పాటలో విప్పి చూస్తే అందులో గంభీరమైన రహస్యాలు కనిపిస్తాయి. ఇందులో రామాయణ భాగవత సన్నివేశాలు నిక్షిప్త మై ఉన్నాయి. వేదాలు ఉపనిషత్తులు చూపిన మార్గం ఇమిడి ఉంది. అందుకే తిరుప్పావైని ఐదో వేద మంటారు. గోదాదేవి రాసిన తిరుప్పావై 30 పాశురాలు ధనుర్మాసం పూర్యయ్యే వరకు భక్తులు రోజుకొకటి చొప్పున పాడుతూ ఆ మహావిష్ణువును ఆరాధిస్తారు. ధనుర్మాసం విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో సంతోషంగా ఉండే విష్ణువును పూజిస్తే కోరిక కోరికలు సత్వరం నెరవేరుతా యన్నడి ఇతిహాసం. గోదాదేవి భగవత్ సాన్నిధ్యాన్ని అనుభవించి ఆకారత్రయములైన జ్ఞానభక్త ప్రవత్తుల ను అనన్యగతిత్వమును, అనన్య శరణత్వమును, అనన్య భోగత్వమును అదే విధముగా పరమాత్ముడి భక్తవ శంకరత్వాన్ని అశేష జనానికి అందించింది. శ్రీక ృష్ణుని కోసం చేసే వ్రతానికి ఒక మంచి సమయమే ధనుర్మాసం. ఈ మాసం జ్ఞానం ఇచ్చే మాసంగా కూడా ఇతిహాసాల్లో చెప్పబడుతుంది. ధనుర్మాస వ్రతం చేయటం సులభమైనది. తెలతెల వారే సమయంలో స్నానం చెయ్యటం, ఆ రోజు పాశురం చదివి, ఆపై శ్రీక ృష్ణుడికి పొంగలి ఆరగింపు చేయటం, ఇక ఆయా పాశురాల అర్థం వినడం అంతే. ఒక్క మాటలో చెప్పాలంటే శ్రీక ృష్ణుని కళ్యాణ గుణాలతో స్నానం చేయటమే ఈ వ్రతం. ఈ మాసంలో సూర్యోదయాత్పూర్వమే అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలనంతరం స్వామివార్లకు ప్రసాదాని ్న సమర్పించి ఆ తరువాత ఈ ప్రసాదాన్ని భక్తులకు వినియోగిస్తారు. తిరుమల మొదలు వైష్ణవాలయాల్లో ధనుర్మాసం పూజలతో పాటు మాసం చివరన శ్రీ గోదాదేవి, శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధస్వామి కళ్యా

## సొంతూరు చేరిన భాదితురాలు

ఊపిరి పీల్చుకొన్న కొవైట్ బాధిత కుటుంబసభ్యులు

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :



బాధితురాలితో ఎమ్మెల్యే

కొవైట్‌లో నరకయాతన అనుభవిస్తున్న పార్వతమ్మ స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చొరవతో ఆమె సొంతూరుకు చేరింది. దీంతో కొవైట్ బాధితురాలి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకొన్నారు. బాధితురాలి కథనం మేరకు వివరాలిలావున్నాయి. తంబళ్ళపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలం ఒడ్డెవంక తాండాకు చెందిన శంకర్‌నాయక్ భార్య పార్వతమ్మ జీవనోపాధి నిమిత్తం కొవైట్‌కు వెళ్ళింది. అక్కడ ఎన్నో కష్టాలు ఓర్చి ఇంటిలో పాచిపనులు చేసుకునేది. అయితే ఉన్నఫలంగా ఆమెను పోలీసులు అరెస్టు చేసి తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడంతో ఇండియాకు రాలేనన్న భయంతో ఉండేది. భార్య ఎదుర్కొంటున్న కష్టాలను భర్త శంకర్‌నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబుకు కొవైట్‌లో పోలీసు అధికారితో పరిచయం ఉండడంతో ఉమ్మడి నెల్లూరుజిల్లాకు చెందిన పోలీస్ అధికారి రషీద్‌ను ఫోన్‌లో సంప్రదించి పార్వతమ్మకు జరిగిన అన్యాయాన్ని వివరించడంతో సానుకూలంగా స్పందించిన పోలీస్ అధికారి రెండు రోజుల క్రితం ఇండియాకు పంపడం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విలేకర్లకు వెల్లడించారు. బాధితురాలు పార్వతమ్మ, భర్త శంకర్‌నాయక్‌లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడ్ గవర్నెన్స్ వీక్ ను విజయవంతం చేయండి

కడప, డిసెంబర్ 16 ప్రభాతవార్త



"ప్రశాసన్ గావోన్ కి ఓర్ 2024" కార్యక్రమంలో భాగంగా.. దేశవ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యు) క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు అధికారులను అదేశించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ నుండి.. భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (దీతిళిశిబి) కార్యాలయం నుండి గుడ్ గవర్నెన్స్ వీక్ (జిజిడబ్ల్యు) క్యాంపెయిన్ ప్రచార ప్రణాళికపై.. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి..ఈ కార్యక్రమానికి డిఆర్వో తోపాటు జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఇంచార్జి సీపీవో హాజరతయ్య, డీఐఓ డా. విజయ్ కుమార్, డీపిఆర్వో వేణుగోపాల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఖిప్రశాసన్ గావోన్ కి ఓర్ఖి 2024 కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో విస్తృమైన ప్రచారాన్ని, ప్రజల్లో అవగాహనను పెంచాల్సిన అవసరం వుందన్నారు. భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (దీతిళిశిబి) ఆధ్వర్యంలో.. సాగుతోన్న ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి, పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన పెంచాలన్నారు.

## మద్దతు ధరపై కలెక్టర్ సమావేశం



కడప, డిసెంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలోని ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు తమ యొక్క దాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం తమ యొక్క కల్లాల వద్ద ధాన్యాన్ని విక్రయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖాధికారులతో మద్దతు ధరపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా కొంతమంది వ్యాపారస్తులు రైతులను చాలా తక్కు ధరకి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు మరియు తేమ శాతం ఎక్కువగా ఉందని వ్యాపారస్తులు రైతులను మోసగించడం జరుగుతుందని, అటువంటి వ్యాపారస్తులపై చర్యలు తప్పవన్నారు. ఎవరైతే వ్యాపారస్తులు రైతుల వద్ద నుండి తక్కువ ధరకు అంటే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొంటారో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వం ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రొద్దుటూరు, చాపాడు, కాజీపేట మూడు మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువగా వ్యాపారస్తులకు విక్రయించకుండా, ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను అనుసరించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ డి ఎం అర్జున రావు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి




కడప, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) వేదిక వద్ద జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి కల్పించిన టిఫిన్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న అర్జీదారులు



# ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా నగర సంకీర్తన

దేవాలయాల పరిరక్షణకు సంఘటితం కావాలి... జనవరి 5న హైందవ శంఖారావం జయప్రదం చేయండి...ఆచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి





మైదుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

పట్టణంలో హిందూ బంధువులు ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా నగర సంకీర్తన చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమం వనిపెంట రోడ్డు అంకాలమ్మ దేవాలయం ఆవరణంలో బ్రహ్మంగారి మఠం ఆచాలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వాములవారు ప్రసంగిస్తూ దేవాలయాలు మన సంస్కార, జీవన విధానాన్ని మనకు నేర్పించి, మనల్ని నడిపించే ఒక అద్భుతమైనటువంటి సమన్వయ కేంద్రం. అంతేకాకుండా ఏ కార్యక్రమం జరిగిన అన్నదానం, గోశాల, ధర్మశాల, యాగశాల, వ్యామశాల, యోగశాల, ఇలా అన్నీ ఉంటాయి. విద్య, వైద్యం, అందించి సమాజ నిర్మాణ కేంద్రంగా పనిచేశాయి. 1947లో అందరికీ స్వాతంత్రం వచ్చింది. కానీ దేవాలయాలకు రాలేదన్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ బ్రిటిష్ వారు తీసుకువచ్చిన మన పాలకులు కూడా వీటినే కొనసాగిస్తున్నారు. దేవాలయాలలో అన్య మతస్తులు ఉన్నారు. శ్రీకృష్ణదేవరాయలు 20 సంవత్సరాల పరిపాలనలో 1. రాజ్యాన్ని జయించిన ఆ ప్రాంతంలో దేవాలయాల గురించి పర్యవేక్షణ పరిశీలన చేసి పురాతన ఆలయాలు ఏవైతే ఉన్నాయో అవి శిథిలావస్థకు వచ్చిన ఆలయాలను గుర్తించి జీర్ణోద్యం చేయడం నిత్య నైవేద్య కార్యక్రమాలకు అవసరమైనటువంటి మాన్యాలను సిద్ధం చేయడం, సర్వాన్ని సంసిద్ధం చేయడం, శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏడు వారాల నగలు ఇవ్వడం. ఇటు ఒరిస్సా నుండి కర్ణాటక వరకు కొన్ని వందల దేవాలయాలని పోషించాడు. ఇది చరిత్ర చెప్పే సత్యం 2. నీరు ఏ ప్రాంతంలో ఉందో కొండల కోనల నుండి చేరుతుందో ఆ ప్రాంతంలో చెరువులు తవ్వించారు, అవి ఇప్పటికీ ఉన్నాయి, దేవాలయాల సంరక్షణ నీటి యాజమాన్యం సక్రమంగా ఉంటే సమాజం బాగుంటుందని పంటలు బాగుంటాయని అందరి కడుపు నిండుతుందని సమాజం సుఖసంతోషాలతో ఉండాలని నమ్మాడు, గురువుల ద్వారా విన్నారు ఆచరించాడు, చరిత్ర కారులు కూడా అభివర్ణించారు. రతనాలు రాశులుగా పోసి అమ్మిన చరిత్ర శ్రీకృష్ణదేవరాయలు కాలంలో మనకు కనబడుతుంది, ఆనాడు దేవాలయాలు సంరక్షించబడ్డాయి, ఆలయాలన్నీ కూడా రక్షించబడ్డాయి, సమాజం సుభిక్షంగా ఉందన్నారు. దేవాలయాలు దేవుడి ఆధీనంలో లేవు దేవాలయాలు సంరక్షణ హిందూ సమాజం చేతిలో లేదు ఈనాడున మన ఉనికి కోసం దేవాలయాల పరిరక్షించుకోవడం మనమంతా సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం వచ్చింది.

2025 జనవరి 5వ తేదీన జరగబోతున్నటువంటి హైందవ శంఖారావం కార్యక్రమంలో హిందూ సమాజమంతా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైదుకూరు నియో జకవర్గ ఇన్ చార్జ్ మాచనూరు సుబ్బారాయుడు, వైయస్సార్‌సీపి మునిసిపల్ వైస్‌చైర్మన్ 8 వార్డు కౌన్సిలర్ మూలె రేణుక, హిందూ సంఘాల సభ్యులు, మహిళలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సర్పంచ్‌కి పరామర్శలు వెల్లువ

**కురబలకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

మదనపల్లె సబ్‌జైలులో ఉన్న అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డిని సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు పరామర్శించారు. అంగళ్ళు గ్రామం కుటీరపరిశ్రమ వద్ద పోలీసులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించి దౌర్జన్యానికి పాల్పడ్డారంటూన సర్పంచ్‌తో పాటు మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ కబ్జా చేశాడంటూ పోలీసులు కేసు నమోదుచేయడం ఎంత వరకు సభబని ఆపార్టీ వైసిపి నాయకులు విమర్శిస్తున్నారు. కేవలం ముంబై చెన్నై రోడ్డు నుంచి గణపతి ఆలయం వరకు సిసిరోడ్డు వేసేందుకు జేసిబితో చదును చేయించారు. ఇది ఓర్వలేని వారు సర్పంచ్‌పై వర్గీయులపై కేసు నమోదు చేసిన తరువాత విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## గ్రీవెన్స్‌డే సమస్యలు పరిష్కారం



**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

కలికిరి తహసీల్దార్ మహేశ్వరీభాయ్ నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో పలు సమస్యలు వచ్చాయి. వాటిని ఆమె అప్పటికప్పుడే పరిష్కరించారు. గ్రీవెన్స్‌డేలో అధిక సంఖ్యలో విద్యార్థులకు చెందిన సర్టిఫికెట్ల కోసం, రైతుల భూములకు సంబంధించిన సమస్యలపై అర్జీలు రావడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ మరిన్ని సమస్యలు రెవెన్యూ అధికారుల సమక్షంలోనే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. తమ సిబ్బందితో గ్రామాల్లో పర్యటించి మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మండలంలోని పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడే కలికిరిలో శిక్షణ కార్యక్రమం

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలోని ఎమ్మార్సీ భవనంలో ఈనెల 17, 18 తేదీల్లో డీపీ ఆర్సీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు 2 రోజుల శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తిరావు పేర్కొన్నారు. 17న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై మండల స్థాయి అధికారులు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఏఎన్ఎం సంక్షేమ, విద్యా సహాయకురాలు, వీఆర్‌ఓలకు అగ్రి ఆర్టికల్చర్లకు, 18న మండల స్థాయి అధికారులకు, సర్వేయర్లకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు వెటర్నరీ మహిళా సంరక్షణ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## ఆధార్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండలంలోని 14 పంచాయతీల్లో ఈనెల 17 నుంచి 26 వరకు పంచాయతీలలో ఆధార్ సెంటర్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పంచాయతీ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భానుమూర్తిరావు పేర్కొన్నారు. 17న ఇందిరమ్మ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో, గుండ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో, మహల్ అంగన్‌వాడీ కేంద్రంలో, 19న మర్రికుంటపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో, 26న మునోళ్లపల్లె అంగన్‌వాడీ కేంద్రంలోనూ, అదే రోజు మహల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆధార్‌సెంటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కేంద్రాలకు ప్రజలు హాజరై ఆధార్ కార్డులలో పేరు, చిరునామా, కొత్త ఆధార్ తదితర వాటిని మార్పు చేసుకోవచ్చని ఎంపీడీవో సూచించారు.

## ముమ్మరంగా తెదేపా సభ్యత్వ నమోదు

**కలికిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో స్థానిక ప్రజలతో సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగింది. దీంతో అధిక సంఖ్యలో ప్రజలు సభ్యత్వ నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, సుధాకర్, రఘు, గంగాధర్, గురుప్రసాద్, శ్రీనివాసులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టక్కోలులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### - కర్రలతో పరస్పర దాడులు

**సిద్దవటం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండలంలోని టక్కోలు గ్రామం అరుంధతి వాడలో ఆదివారం రాత్రి జరిగిన ఘర్షణలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సుబ్బ రామచంద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ ఆదివారం రాత్రి టక్కోలు అరుంధతివాడలో బాల మునెయ్య, జేమ్స్ బాబు కుటుంబాల మధ్య పాత కక్షలు మనసులో పెట్టుకొని బాలచైతన్య అనే వ్యక్తి ఈశ్వరయ్యను తిడుతున్నాడన్నారు. ఎందుకురా మా తమ్ముని తిడుతున్నావని ఈశ్వరయ్య అన్న మల్లికార్జున అడగడంతో నీవేందిరా అంటూ ఇరు కుటుంబాల వారు ఘర్షణ పడ్డారన్నారు. ఈ ఘర్షణలో కర్రలతో దాడి చేయడంతో మల్లికార్జునకు తలకు తీవ్ర గాయాలు కాగా అమ్మ ఓబులమ్మకు, తండ్రి బాల మునెయ్య, తమ్ముడు ఈశ్వరయ్యలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారన్నారు. స్వల్పగాయాలైన వారిని ఇంటికి పంపించారన్నారు. మల్లికార్జునకు తలకు తీవ్ర గాయం కావడంతో అతన్ని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. దీంతో నేలటూరు ఈశ్వరయ్య ఫిర్యాదు మేరకు ఒంటిమిట్ట సీఐ బాబు ఆదేశాల మేరకు బాల చైతన్య, వంశీ కిరణ్, జయరాజు, జేమ్స్ బాబులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సుబ్బరామచంద్ర తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు పట్టివేత

### - ఒంటిమిట్ట సీఐ టి.బాబు

**సిద్దవటం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలంలోని మాచుపల్లి, కడప రహదారి నందు ఇసుక అక్రమ రవాణా కడపకు తరలిస్తుండగా స్థానిక పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. మాచుపల్లి పెన్నానది నుంచి ఇసుక అక్రమ రవాణా కడపకు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరం నిమిత్తం మాత్రమే ఉచిత ఇసుక విధానం అమలు చేసిందన్నారు. అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా కడపకు తరలిస్తున్న విషయాన్ని స్థానికులు సమాచారం ఇవ్వడంతో మాచుపల్లి, కడప రహదారిలో రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక మండల తహసీల్దార్‌కు అప్పజెబుతున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఇన్‌ఛార్జి ఎస్సై శివప్రసాద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**దువ్వూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**



ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యలను త్వరితగతిన సంబంధిత అధికారులు పరిష్కరించాలని తహసీల్దార్ ఇక్బాల్ బాషా అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, రైతులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. రీ సర్వే వల్ల తమ విస్తీర్ణాలు తగ్గిపోయాయని అలాగే పాస్ బుక్కుల్లో వేరే విధంగా వచ్చాయని పేర్కొన్నారు. వీటిని అన్నింటిని సంబంధిత వీఆర్వోలు, సర్వేయర్లు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్‌లు కరీముల్లా, వేణుగోపాల్, ఏఈలు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెండవ విడత శిక్షణ

**దువ్వూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభా భవన్‌లో మంగళవారం పంచాయతీల అభివృద్ధిపై సర్పంచులకు, కార్యదర్శులకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఈ శిక్షణలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, ఏఎన్ఎంలకు రెండు రోజులు శిక్షణ ఇస్తారని సంబంధిత సిబ్బంది అందరూ హాజరు కావాలని తెలిపారు.

## యుసి ఎల్ ఉద్యోగి మృతదేహం కాలువలో లభ్యం

**పులివెందుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

యురేనియం నందు ఏఎండి ఆపరేటర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ రామాంజనేయులు (28) మృతదేహం కాలవలో లభ్యమైనది. ఆదివారం సాయంత్రం నలపు రెడ్డి పల్లెకు దారిలో ఉన్న కాలువ గట్టున మోటార్ వెహికల్ గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయం తెలిసిందే. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం మృదేహాన్ని కనుక్కొని బయటికి తీసి, ప్రభుత్వ ఆస్పత్రి లో శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని పట్టణ సీఐ నరసింహులు తెలిపారు. మృతు ని సొంత గ్రామము వేముల మండలం, మబ్బు చింతలపల్లి ప్రస్తుతం పట్టణంలోని ఎరుగుడిపల్లెలో నివాసం ఉంటున్నారు. మృతుడు ఆదివారం పూజలు చేయించుకుని పూజా సామాగ్రిని కాలవలో కలపడానికి వెళ్లి ప్రమాదముషత్తు పడడం జరిగిందని ఈత రాక మునిగిపోయినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందని సిఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరసింహులు తెలిపారు. సంఘటన గల కారణాలు పూర్తి విచారణ తర్వాత వెల్లడిస్తామన్నారు.

## కొనసాగుతున్న రిలేనిరాహారదీక్షలు

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



మున్సిపల్ ఇంజనీరింగ్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను ఆదుకోవాలని సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు రిలేనిరాహాదీక్షలు చేపట్టారు. గత వారం రోజులుగా సమస్యలపై మున్సిపల్ కార్మికులు రిలేనిరాహారదీక్షలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు బాలక్రిష్ణ, సెక్రటరీ గోపాల్‌క్రిష్ణ, రత్నకుమార్‌లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టెక్నికల్, నాన్‌టెక్నికల్‌కు వేతనం రూ.29,200, 24,500లు ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికును క్రమబద్ధీకరణ చేయాలన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన వారికి రూ.10లక్షలు, అంగవైఖల్యం పొందిన వారికి రూ.5లక్షలు ఇస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసనలో భాగంగా రిలేదీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.

## టిడిపి కార్యకర్త మృతికి సంతాపం

**కురబలకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



కురబలకోట మండలం సిద్దారెడ్డిగారిపల్లెకు చెందిన టిడిపి కార్యకర్త సిబి.అశోక్ కుమార్ మృతికి రాజంపేట పార్లమెంట్ బీసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ సంతాపం తెలిపారు. అనారోగ్యంతో అశోక్‌కుమార్ మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. అశోక్‌కుమార్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశాడు. సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేశారు. మృతదేహాన్ని సందర్శించి సురేంద్రయాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.

## కష్టపడిన వారికి సముచిత స్థానం



**రామసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీలో పార్టీకోసం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు, విదేయులుగా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యేషాజహాన్‌బాషా తెలిపారు. మండలంలో గత రెండురోజుల క్రితం జరిగిన చెరువుల సాగునీటి సంఘ ఎన్నికల్లో ఎన్నికైన ఛైర్మెన్‌లు మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు సారధ్యంలో సోమవారం మదనపల్లెలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే షాజహాన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్‌లను ఎమ్మెల్యే అభినందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తగ్గిన టమోటా ధరలు

### ఆందోళనలో రైతన్నలు

**ములకలచెరువు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

టమోటా ధరలు ఉన్నఫలంగా తుగ్గముఖం పడుతున్నాయని టమోటా రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 15రోజుల క్రితం మొలకలచెరువు టమోటా మొదటి రకం కిలో రూ.15లు పలకగా మార్కెట్‌లో ధరలు అంతంతమాత్రంగానే పలుకుతున్నాయి. మార్కెట్‌కు వచ్చే రైతులు మదనపల్లె, కర్నాటక రాష్ట్రంలోని వడ్డిపల్లి, కోలార్ తదితర మార్కెట్లకు టమోటాలను తరలిస్తున్నారు. ధరలు ఇలాగే నుంటే రైతన్నలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ములకలచెరువు మార్కెట్‌నుంచి తమిళనాడు రాష్ట్రానికి మినహా బయట రాష్ట్రాలకు ఎగుమతి కావడం లేదు. ధరలు పెరుగుతాయోమోనని రైతులు విన్నకుండిపోయారు. టమోటా రైతులు ధరలు తగ్గుముఖం పట్టడంతో ఆందోళన చెందుతున్నారు.



# అనుమతులు ఇచ్చారు... షరతులు మరిచారు



**రాజంపేట, డి శం బర్,16, ప్రభాత వార్త**

ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం ప్రజలకు భవన నిర్మాణ ల కొరకు ఉచిత ఇసుక పాలసీనీ తెచ్చింది. ఈమేరకు అనుమతులుకూడ ఇచ్చారు. అయితే వీటి పట్ల సంబంధిత శాఖ అధికారులు, షరతులు మరిచారు.సాధారణంగా ఇసుకను నింపుకొని వెళ్ళే టిప్పర్ లు గాని ,ట్రాక్టర్లు గాని ఇసుక గాలి కి లెయ్యకుండ క్వారీలో లోడు కాగానే దానిపై పట్టలు కట్టుకొని బయటికి రావాలి. అలా కాకుండా ఓవర్ లోడుతో టాప్ పైకి ఇసుకను నింపుకొని పట్టలుకప్పుకో కుండా వెళుతున్నాయి. ఈ వాహనాలు అదికంగా కడప చెన్నై ప్రధాన రహదారి పైనే ఎక్కువ గా ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ వాహనాలు నడిపే డ్రైవర్లు కూడా అత్యంత వేగంగా నడుపు తారు. దీనికి కారణం ఒకరిపై మరొకరు పోటీలు పడి ఎక్కువ టి ప్పులు తరలించేందుకు ప్రయత్నిస్తారు. ప్రతి రోజు ఈ ఇసుక క్వారీల నుంచి వందల టి ప్పులఇక్కడ నుంచి అన్నమయ్య కడప జిల్లాలో నీ పలు ప్రాంతాలకే కాకుండా కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూర్ కు కూడా తరలిస్తారు.అన్ని ప్రాంతాల్లో ఇసుక దొరికినప్పటికి ఈ ప్రాంతం ఇసుక తెల్లగాను, నాణ్యతగా ఉంటుందని ధర కాస్త ఎక్కువ అయినప్పటికి దీని పైనే ఇతర ప్రాంతీయులు ఇష్టపడతారు. అందుకే వీరు పడే ఈ పోటీలలో ఇక వారి స్పీడు ఎలా ఉంటుందో చెప్పనక్కరలేదు. ఏవిధంగా ఇసుక లోడ్లు టాప్ పైకి ఇసుకను నింపుకొని పట్టలు కట్టుకోకుండ నిత్యం ప్రజలు అనేక రకాల ప్రయాణికులు వివిధ రకాల వాహనాలు అదికంగా తిరిగే ప్రధాన రహదారి పైనే ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు అదిక స్పీడుతో వెళుతుంటే గాలికి లేసే ఇసుక రేణువులు వెనుక, ముందు, ప్రక్కన వెళ్ళే కాలి నడక ప్రజలు మొదలు కొని బైకులోనూ ఇతర వాహనాలోనూ, చివరకు ఆర్.టి.సి. బస్సులో ప్రయాణించే ప్రయాణికులు, డ్రైవర్లు సైతం గాలికి లేసే ఇసుక రేణువులు కళ్ళలో పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఇసుక రవాణా చేస్తున్న పట్టలు కప్పని వాహనాలు వెనుక ద్విచక్ర వాహనంలపై వెళితే ఆ ఇసుక రేణువులు కళ్ళలో పడి తే ఇక వారి పని అంతే ముందే హైవే రహదారి పై అడుగడుగునా గుంతలే వాహన దారులు కనీసం ఒక్కో చోట ఒక్క గుంతనుకూడ తప్పించలేని పరిస్థితి.ఇలాంటి గుంతల మయంతో ఉన్న రోడ్డు పై ప్రమాదాల భయముతో ప్రానాలు గుప్పెట్లో పెట్టుకొని గడుచుగా గమ్య స్థానాలకు చేరుతుంటే ,యి లాంటి మోకాటి లోతు ప్రమాదాలకు నిలయాలైన గుంతలను కూడా ఇసుక రవాణా చేసే టి ప్పర్లు,ట్రాక్టర్లు లెక్క చేయకుండా అత్యంత వేగంగా నడుపు తూ ముందు, ప్రక్కన వెళ్ళే వాహనాలను ఓవర్ టేక్ చేస్తు గుంతలను లెక్క చేయకుండా అత్యంత వేగంగా గాలిలో వెళుతున్న స్పీడును తలపిస్తున్నాయి. అవి వెళ్ళే వేగానికి అందులో ఉన్న ఇసుక రేణువులు గాలికి లేసి వెనుక, ప్రక్కన, ముందు వెళ్ళే వాహన దారులు, ప్రయాణికులు కళ్ళలో పడి అనేక ప్రమాదాలకు గురి అయిన దాఖలాలు ఉన్నాయి. ఇంత జరిగి ఎంతో మంది ప్రాణాలు గాల్లో పెట్టిన దీపాలుగా ఆరిపోతుంటే, వీటి పట్ల చర్యలు తీసుకొని నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం జరుగుతుంది.ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ నీ అమలు చేస్తే వాటి పట్ల షరతులు విధించి చర్యలు తీసుకోవాలసిన అధికార్లు వాటిని విస్మరించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అంటే ఇక ప్రజా రక్షణ కల్పించాల్సి న బాధ్యత కలిగిన అధికారులు ఎవరో అంతుబట్టడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ పై స్థాయి అధికారులు చర్యలు తీసుకొని ఇసుక రవాణా చేసే వాహనాలు పట్ల ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకొని ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టలు కట్టుకొని రవాణా లు చేయించి రహదారి పై వెళ్ళే ప్రయాణికులు కు రక్షణ కల్పించాలని కోరుతు న్నారు.

# వాసవి క్యాటరింగ్ కొలిశెట్టి వెంకటేశ్వర్లు మృతి బాధాకరం

**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

వాసవి క్యాటరింగ్ యజమాని కొలిశెట్టి వెంకటేశ్వర్లు (58) మృతి చాలా బాధాకరమని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా, స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయి కృష్ణ, వై.వి.యు పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు సుబ్రహ్మణ్యం, కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్లు మాలేపాటి సునీల్ కుమార్, పబ్బతి చంద్రశేఖర్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు సత్య టౌన్షిప్ సముద్రాల సుబ్బారావు, పబ్బతి సురేంద్రబాబు, శ్రీ సత్యనారాయణ ఐరన్ అండ్ స్టీల్ షాప్ దర్శి సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు సత్యనారాయణ,హజరత్, జీవి సత్రం పబ్బతి శ్రీనివాసులు, మాధవరం మోహన్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు అన్నారు,

# సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..

**తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడ డం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శన మిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్ర దాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణం లోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మధురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..**

**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానికి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం.....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగ దారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.



**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు.. వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించు కోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యా వరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణా ళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగు తున్నా. అలాగే మా వారి ప్రోత్సా హం కూడా నన్ను ముందుకు



నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు.

# వారిపై చెడు ప్రభావం పడేలా..

**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సి న అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు.

**మెకానిక్ కావలెను**
నందలూరు మండలంలో గల భారతీయ స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న
**మణికంఠ టూ వీలర్ మెకానిక్ షాప్**
నందు పనిచేయడానికి అనుభవం కలిగిన మెకానిక్‌లు మరియు హెల్పర్‌లు కావలెను.
జీతం వారి అనుభవం బట్టి నిర్ణయించబడును.
సంప్రదించాల్సిన నంబర్ :
7095255633.

# బాధ్యతాయుతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

రాయచోటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన సమస్యలను బాధ్య తాయుతంగా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరు తోపాటు డిఆర్ఓ మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అం దిన సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలు ఇచ్చిన అర్జీలోని అం శంపై దృష్టి పెట్టాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను పరిశీలించి, విచా రణ చేసి పారదర్శకతతో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీ లు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్య తగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి. అలాగే రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖా స్తులను నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు.

### కోర్టు కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వ శాఖలలో కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో కౌంటర్ ఫైల్ చేయాలని లేని పక్షంలో సంబంధిత అధికారులపై అవసరమైన క్రమశిక్షణ చ ర్యలు తీసుకోవాలని ఇటీవల గౌ.హైకోర్టు ఆదేశించిందని కలెక్టరు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి కోర్టు కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కనీ సం 15 రోజుల ముందుగానే కౌంటర్‌ను సిద్ధం చేయాలని, నిర్ణీత కాల వ్యవధి లో కౌంటర్ ఫైల్ చేయని వారిపై తప్పనిసరిగా క్రమశిక్షణ చర్యలు తీసుకుం టామని జిల్లా మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.

## ఉద్యోగస్తుల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

కడప కలెక్టరేట్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎ న్నికలలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేసి కరపత్రాలు పంచారనే ఆరోప ణలపై సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ విచారణ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి వి లేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ మైదుకూరు పొద్దు టూరు కడప డిపోలలో ఎన్నికల ప్రచారం నిర్వహించననే అంశంపై నాలుగు కేసులు నమోదయాయని వీటిపై జిల్లా కలెక్టర్ విచారణ చేశారని తనపై వ చ్చిన ఆరోపణలపై ఎటువంటి ఆధారాలు లేవని తెలపడం జరిగిందని దీనిపై కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ఇంకను రెండు మూడు సా ర్లు విచారణ నిర్వహించే అవకాశం లేకపోలేదన్నారు. ప్రతి శాఖలోనూ సమస్య లు ఉన్నాయని వాటిని పరిష్కరించాలనే ధోరణి ప్రభుత్వానికి లేదన్నారు ఇ ప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగస్తులపై కక్ష సాధింపు మానుకొని జాయింట్ కౌన్సి లింగ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉద్యోగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు నా పైన పెట్టిన కేసులు అసలు కేసులే కాదని దీ నిపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నానన్నారు.

## ఢిల్లీలో జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం

ఎర్రగుంట్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త




భారతదేశంలోని ఎస్సీ ఎ స్టీ బీసీల రిజర్వేషన్ 50 నుంచి 80శాతం పెం చాలని, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండ వీ రయ్య నాయకత్వంలో ఈ నెల 18వ తేదీ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరగబోవు ధర్నా కార్యక్రమానికి కడప జిల్లా ఎర్రగుంట్ల నుంచి నాయకులు కార్యకర్తలు ఢిల్లీకి సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాం గం 75 సంవత్సరాలు పూర్తికావస్తుందని అప్పటి పరిస్థితులు అనుగుణంగా పీ డిత వర్గాలను అభివృద్ధి చెందడానికి రాజ్యాంగంలో ఈ 50 రిజర్వేషన్ క ల్పించారు. రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు అభి వృద్ధి చెందలేదని దానిని 80 పెంచాలని దండు వీరయ్య నాయకత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నారని తెలిపారు.

## నేటి నుండి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

వీరబల్లి, డిసెంబర్ 16, ప్రభాత వార్త:

ప్రిన్సిపల్ డిఆర్‌సి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా పరిషత్ వైయస్సార్ జిల్లా వారి ఉత్తర్వుల మేరకు మండలంలోని మండల స్థాయి అధికారులకు, స ర్పంచ్‌లకు, కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు మహిళ సంరక్షణ కార్యద ర్శులకు, సంక్షేమ మరియు విద్య సహాయకులకు, ఇంజనీరింగ్ సహాయకు లకు, ఎనర్జీ సహాయకులకు, వీఆర్వోలకు, సర్వే అసిస్టెంట్లకు, హెల్త్ అసిస్టెంట్ల కు, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు, వెటర్నటీ అసిస్టెంట్లకు, సచివాలయ సిబ్బందికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికరణ పై రెండు రోజుల అనగా డిసెంబర్ 17 నుండి 19వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్ సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. కావున మండలంలోని అందరూ అధికారులు ఈ శిక్షణ కా ర్యక్రమానికి అందరూ తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

## కిశోర వికాసం శిక్షణ తరగతులు




పుల్లంపేట: డిసెంబర్ 16( ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ఎండిఓ కార్యాలయ సభ భవనంలో సోమవారం మం డల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వత్తలూరు సూపర్వైజర్ మణెమ్మ మాట్లాడుతూ నైపుణ్య ఉపాధి, లింగ వివక్షత, సంపూర్ణ ఆహార ఆరోగ్యం, ఆత్మరక్షణ, నాణ్యమైన విద్య, మానవ అక్రమ రవాణా ,బాల్యవివాహాలు అ రికట్టడం, లైంగిక వేధింపులు రక్షణ తదితర విషయాలపై ఆమె సవివరంగా శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమావేశంలో తాసిల్దార్, ఎండిఓ కార్యాలయ, అడ్మినిస్ట్రే టివ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ, వెలుగు ఏపీఎం సుబ్బలక్ష్మమ్మ, సిడి పిఓ సౌభాగ్యమ్మ ఏసిడిపి ఓ సరళాదేవి ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మలదేవి, జయ లక్ష్మమ్మ, మండల పరి ధిలోని జీఎంఎస్కేలు, మండలంలోని అన్ని అంగన్వాడీ కార్యాలయ టీచర్లు 71 మంది, ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషోర్ వికాసం పోస్టర్లు ఆవిష్కరించారు.

## విద్యుత్ స్థాప కేంద్రంలో కార్మికుడి మృతి

ఎర్రగుంట్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండల పరిధిలో కనీస భద్రత లేని డాక్టర్ ఎంవి ఆర్‌టిపిపిలో స్టేజ్ 4 యష్ ప్లాంట్ లో సంధిఫ్ ప్రమాదవశాత్తు ప్లైయాష్‌లో కూరుకు పోయి మృతి చెందాడు. ఆర్.టి. పీ.పీ యాజమాన్యం భద్రతలో పూర్తిగా విఫ లమైంది. భద్రత లేక కార్మికులను పట్టించుకొనే నాధుడే లేక కార్మికుల ప్రాణా లు గాలిలో కలుస్తున్నాయి. చనిపోయిన కార్మికునికి నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కార్మిక సంఘాలు, ప్ర జాసంఘాలు డిమాండ్ చేస్తు మెయిన్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి విద్యాశాఖ ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ దృష్టికి కార్మిక శాఖ మాత్యులు వారి ద్రుష్టికి తీసుకెళ్తామన్నారు.

## మంచి చేసేందుకే తెదేపా ప్రభుత్వం

వీరపునాయునిపల్లి, డిసెంబరు 16, ప్రభాతవార్త :

ప్రజలకు మంచి చేయాలన్న చిత్తశుద్ధితో తెదేపా ప్రభుత్వం ఉందని కమలా పురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి అన్నారు. వీరపునాయనిపల్లె మండలం కొమ్మద్ది గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి పా ల్గొన్నారు. రైతులు అర్జీలో రూపంలో తమ సమస్యలను ఎమ్మెల్యే చైతన్య రెడ్డి దృష్టికి తెచ్చారు. 30 సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే చైతన్యరెడ్డి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్ర మాలు ఇప్పుడిప్పుడే బయటికి వస్తున్నాయని. ముఖ్యంగా ఎస్సీలకు చెందిన భూములను రిజర్వాయర్ పేరుతో మోసం చేసి వైసిపి నాయకులు తమ పే ర్లతో ఎక్కించుకొని చేపల చెరువులు తవ్వించుకున్నారని అన్నారు. ఎస్సీలను అధికారుల వద్దకు పంపి మీ పేర్లు ఆన్లైన్లో చేయించుకోమని చెప్పి అలాగే నా యకులు, అధికారులకు ఫోన్లు చేసి ఆన్లైన్లో ఎక్కించవద్దని చెప్పి ఎస్సీలను ఇ బ్బంది పెట్టారని వారంతా ఎవరికి భయపడకుండా తమకు జరిగిన అన్యా యాన్ని ధైర్యంగా చెప్పాలన్నారు.



## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

గాలివీడు, డిసెంబర్ 16(ప్రభాతవార్త):



కాటమరాజు దేవాలయ స్థల ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని నాగూ రువాండ్లపల్లెకు చెందిన ప్రజలు పేర్కొ న్నారు. నూలివీడు పంచాయతీ నాగూరు వాండ్లపల్లెకు సమీపంలో పశువుల మంద కాటమరాజు దేవాలయం స్థల ఆక్రమణపై సోమవారం గ్రీవెన్స్ లో తహసీల్దార్ భాగ్య లతకు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు నాగూరువాండ్లపల్లెకు సమీపంలో సర్వే నెంబర్ 1880, 1887 రెండుఎకరా లకు పైబడి భూమి కలదని వారు పేర్కొన్నారు. ఈ భూమిని గ్రామ ప్రజలందరూ గత పూర్వీకుల నుంచి నేటి వరకు పశువుల మందను సంక్రాంతి పండుగ రోజు చిట్లాకుప్ప వేసి పశువులను బెదిరించడానికి కాటమరాజు దేవాల యం కలదని అక్కడ గ్రామ ప్రజలందరూ కనుమ ఉత్సవాన్ని జరుపుకుంటూ ఉంటామని తెలిపారు. అలాంటి భూమిని దివంగత గ్రామ వీఆర్ఏ శ్రీనివా సులు పేరు మీద డీకేటీ పట్టా చేయించుకున్నాడని వారి కొడుకు నేడు ఆ భూ మి చుట్టూ కంచె వేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నా రు. ఎప్పటి నుంచో ఉన్న దారి కూడా లేకుండా మూసేస్తున్నాడని అక్కడ దారి లేకుండా మూసేస్తే పైన ఉన్న పొలాలకు వెళ్లడానికి దారి లేదని తెలిపారు. గ్రా మ ప్రజల సౌకర్యం దృష్ట్యా ఆ భూమి ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు.

## కమిటి సమావేశం నిర్వహించాలి

పీలేరు ,డిసెంబర్ 16 ప్రభాతవార్త ః



మండలంలో క్రమం తప్పక ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిట రింగ్ కమిటి సమావేశం నిర్వ హించాలని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బృం దం సోమవారం తహశీల్దారు భీమేశ్వర్‌రావును కలసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా డివిఎంసి సభ్యులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సూచనల మేరకు మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రతి నెలా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరిం చినప్పటి నుంచి ఇంతవరకు సమావేశాన్ని నిర్వహించలేదని గుర్తు చేశారు. ఫలి తంగా ఎస్సీ, ఎస్టీ ప్రజలు చాలా సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి నెలా విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సమావేశం నిర్వహించి ఎస్సీ,ఎస్టీ ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరినడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో విజయ్ దివస్ వేడుకలు

పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త ః



1971లో జరిగిన భారత్ పాక్ యుద్ధంలో మనా దేశం సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవ త్సరం నిర్వహించే విజయ్ దివస్ కార్యక్రమాన్ని పీ లేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జా తీయతా భావంతో నిర్వహించారు. జాతీయ కేడెట్ కోర్ (ఎన్‌సిసి) యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం. సుధాకర రెడ్డి విజయ్ దివస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భారత సాయుధ దళాల త్యాగాలను గౌరవించడంలో ఈ దినో త్సవం కీలకమని ఆయన అన్నారు. దేశ బలానికి పునాదైన దేశభక్తి, ఐక్యత, సమగ్రత వంటి విలువలను యువతలో నూరిపోస్తుందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. వెంకటరమణయ్య మాట్లాడుతూ విజయ్ దివస్‌ను గుర్తు చేసుకోవడం, వీరజ వాన్ల త్యాగాలను స్మరించుకోవడం మన అవసరమని వివరించారు. 1971 యుద్ధంలో వీరుల ధైర్య, సాహసాలు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ఈ తరం జాతి నిర్మాణంలో తమ పాత్రను పోషించడం అవసరమని అన్నారు. వీ ర జవాన్లకు నివాళులర్పిస్తూ విద్యార్థుల కర్తవ్యస్మరణ పాటలు, ప్రసంగాలు, ఉ పన్యాసాలు ఈ కార్యక్రమంలో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో భా గంగా జాతీయ ఐక్యతను కాపాడటానికి, జాతి సేవకు మన వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఆధార్ అప్డేషన్ కొరకు ప్రత్యేక క్యాంపులు

పులివెందుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త :

ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్, డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ లో ఉన్నందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ టైం షెడ్యూల్ ను 17.12.2024 నుండి 20.12.2024 వరకు పులి వెందుల పురపాలక సంఘ వార్డు పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలోని బాల బాలికలకు, నిర్దేశించిన ప్రాంతములలో క్రింద తెలిపిన సచివాలయముల నం దు క్యాంప్స్ నిర్వహించడం జరుగునని పులివెందుల మున్సిపల్ కమిషనర్ రా ముడు ఒక ప్రకటనలో తెలిపారు. 17.12.2024 న చెన్నారెడ్డి కాలనీ సచివా యం, నగరిగుట్ట సచివాలయం నందు 18.12.2024 న ప్రశాంతి నగర సచి వాలయం, మున్సిపల్ మస్టర్ ఆఫీస్ నందు 19.12.2024 న పెద్దకొండప్ప కాలనీ సచివాలయం, భాకరాపురం సచివాలయం నందు 20.12.2024 న ఉలిమెల్ల సచివాలయం, రాజీవ్ కాలనీ సచివాలయం నందు ఆధార్ నమోదు కేంద్రములు నిర్వహించబడునని తెలిపారు.

## వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త



వెనుకబడిన జిల్లాల అ భివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కే టాయించేవిధంగా ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ కా ర్యాలయంలో నిర్వహిం చిన గ్రీవెన్స్‌లో జాయిం ట్ కలెక్టర్ అతిధిసింగ్‌కు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వా రు మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాలు అయినా రాయలసీమ తోపాటు నెల్లూ రు ప్రకాశం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పూర్తి చేయాలని కోరారు. అలాగే విభజన హక్కు చట్టంలో పొందపరచిన విధంగా కడప ఉక్కు పరిశ్రమను పూర్తిచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కడప జిల్లాలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, ఎం ఎస్ఎం ఈ పరిశ్రమ అమరావతికి తరలింపులో ఆపాలని అన్నారు. అలాగే రాయలసీమ జిల్లాలలో పెండింగ్ ఉన్న గాలేరి నగరే హంద్రీనీవాతెలుగుదేశం గంగ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు తాగు సాగునీరు అందించాలని కోరా రు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గారు కచ్చితంగా మీరు మా దృష్టికి తెచ్చిన విషయాలన్నిటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు సైకిల్ గుర్రప్ప సుబ్బారాయు డు శంకరు, కిషోర్ కృష్ణమూర్తి అంజి నాగేంద్ర, శ్రీరాములు పాల్గొన్నారు.

## లోకాసమస్త హ్యూమన్ రైట్స్ జిల్లా మహిళా విభాగ జనరల్ సెక్రెటరీగా షేక్ మున్ని

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :



స్థానిక పట్టణానికి చెందిన షేక్ మున్నిని లోకాసమస్త హ్యూ మన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ కడప జిల్లా మహిళా విభాగ జనరల్ సెక్రటరీగా నియ మించినట్లు సంస్థ ఫౌండర్,నేషనల్ ఛైర్మన్ జిపి నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. షేక్ మున్ని మాట్లాడుతూ నాపై న మ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు లోకాసమస్త హ్యూమన్ రైట్స్ సంస్థ ఫౌండర్, నేషనల్ ఛైర్మన్ జిపి నరసింహులు మరియు సంస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.మున్ముందు సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కుల గురించి మరిన్ని అవగాహన కార్యక్రమా లు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు నా వంతు కృషి చేస్తా నని తెలియజేశారు.

## శివోహం ఛైర్మన్ ఆధ్వర్యంలో అన్నధానం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :



ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రతి సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వా మి ఆలయంలో నిర్వహించే అన్నప్ర సాద సేవలో భాగంగా ఈ సోమవా రం శివోహం అన్నప్రసాద సేవా సం ఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, భార్య కవిత, కుమారుడు ధీరజ్ రామిరెడ్డి, కోడలు గీతా మోనిక, కు టుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శివోహం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దా దాపు గత 3 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం తరపున తాము ఈ అన్నప్రసాద సేవ నిర్వహిస్తున్నామని, ప్రజల స్పందన, సహకారం మరువలేనిద్నారు. శివోహం వారి సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని వి వరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మురుకూ టి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లిం గారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 7538 కేసులు పరిష్కారం

కడప లీగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అ దాలత్ నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 20 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 7104 క్రిమి నల్ కేసులు, 262 సివిల్ కేసులు, 172 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారం అయ్యాయి. రూ.30,6235,148 కక్షిదారులకు చెల్లించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రు ద్దీన్‌లు తెలిపారు. సహకరించిన అన్ని శాఖల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసదస్సు




పెండ్లిమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని తుమ్మలూరు గ్రామ పంచాయతీలో సోమవారం రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతుల కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. రైతులకు అండగా ఉండే చంద్రబాబు నాయుడు రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తతీసుకొస్తున్నారన్నారు. తు మ్మలూరు ఎస్సీ గ్రామస్థులు స్మశానానికి దారి లేకపోవడంతో ఎమ్మెల్యే వెం టనే స్పందించి తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా సమస్యలుంటే అర్జీ ఇవ్వాలని ఆయన కోరారు. రైతులు ఇచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరిస్తారని ఆయన తెలిఎపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగకు ముస్తాబైన దేవాలయాలు

రైల్వేకోడూరు డిసెంబర్ 16 ప్రభాత వార్త.

పట్టణంలోని డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా జరగనున్న క్రిస్మస్ పండగ ను ఘనంగా క్రైస్తవులు జరుపుతున్న సందర్భంలో పట్టణంలో ఉన్న దేవాల యాలను అంగరంగ వైభవంగా అలంకరించారు. ముఖ్యంగా ప్రధాన రహదా రిలోని 150 సంవత్సరాల పైగా ఉన్న లూథరన్ దేవాలయం, వైసిపి కార్యాల య సమీపంలో ఉన్న ఎస్కోలు మందిరం, కోర్టు సమీపంలో ఉన్న హోసన్న మందిరం, బస్టాండ్ సమీపంలో ఫిల దెల్ఫియ మందిరం, ఆర్ఎస్ రోడ్ లో ఉన్న చిన్న చిన్న ప్రార్థనా మందిరాలను చక్కగా రూపొందించారు. దేవాలయా లలో రంగురంగుల పెయింటింగ్ లను కొట్టి , రంగురంగుల కాగితాల అలం కారింప జేసారు. దేవాలయ ముందు భాగంలో బాల యేసు, పశువుల తొట్టె ను ఏర్పాటు చేసి దేవుడు క్రిస్మస్ రోజున జన్మించాడని నానుడితో ఈ పండు గను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ముఖ్యంగా కుటుంబ ఇంటిల్లి పాది నూతన బట్టలతోనూ, రకరకాల పిండివంటలతోనూ రంగ రంగ వైభవం గా డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను నిర్వహించనున్నారు.

## ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్‌గా...

తొండూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :

ఇంటికి ఒక స్పీకర్ ఊరికి ఒక ట్రైనర్ ఉండాలనే లక్ష్యంతో గత 27 సంవ త్సరాలుగా లక్షల మందికి ఉచిత మోటివేషన్ చేస్తూ శిక్షణా తరగతులు నిర్వ హిస్తున్న గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 (శనివారం ఆదివారం) తిరుపతిలో ఒక హోటల్ లో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పలక రమేష్ శిక్షణ పొంది ఉత్తమ మోటివేషనల్ స్పీకర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా రు. ఈ సందర్భంగా పలక రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులను మోటివేట్ చేస్తూ గైడ్ చేస్తూ ఉన్నత లక్ష్యాలు చేరుకునే విధంగా సలహాలు సూచనలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, రీజినల్ ప్రెసిడెంట్ రత్నశేఖర్, నేషనల్ డైరెక్టర్ సుబ్బారావు, ఇంచార్జ్ తహసున్నిసా బేగం,మెంటార్లు పాల్గొన్నారు.

## సంబరాల్లో టిడిపి నాయకులు




పెద్దమండెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

నియోజకవర్గంలో 50వేల టిడిపి సభ్యత్వ నమోదు చేసుకుందని సోమ వారం పెద్ద మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మండల ఇంచార్జ్ శంకర్‌రెడ్డి హాజరయ్యారు మండలంలో అత్యధిక సంఖ్యలో 950 సభ్యత్వాలను పూర్తిచేసిన ఫాపిడిమన్కు అహ్మద్‌కు పూలమాలవేసి సన్మానం చేశారు. గత ఐదు సంవత్సరాల వైసిపి అ రాచక పాలనలో అభివృద్ధిని పక్కనపెట్టి దౌర్జన్యాలు దోపిడీలు అక్రమ కేసులు తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయన్నారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షే మాలు పర్వతం చెప్పిన ఆరు హామీలను అమలు చేయడం జరుగుతుందని అం దుకు కొంత సమయం పడుతుందన్నారు. రాబోయే సంవత్సరం నుండి అన్ని సంక్షేమ పథకాలు మాట ఇచ్చిన బాబు హామీలు నెరవేరడం జరుగుతాయని మండల ఇన్చార్జ్ శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్ జీవీఎస్ ప్ర సాద్ విశ్వనాథరెడ్డి చంద్రారెడ్డి, గంగాధర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

పెద్దమండెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

రేపటి నుండి ప్రభుత్వం స్థానికీకరణ సుస్థిర అభివృద్ధి ప్రచాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక మండలంలో జరుగుతుందని ఎంపీడీవో శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అందరు అధికారులు ప్రజా ప్రతి నిధులు సచివాలయ సిబ్బంది హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావే శంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సుస్థిర అభివృద్ధి రచనలపై సమావేశంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందరూ అధికారులు ఈ సమావే శానికి హాజరు కావాలన్నారు. ఈనెల 18, 19 తేదీల్లో స్థానిక మండల కార్యాల యంలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల స్థా యి అధికారులు అందరూ పాల్గొనాలని తెలిపారు.

## పన్నులు చెల్లించి సహకరించండి

మైదుకూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

డిసెంబర్ నెలాఖరులోపు పన్నులు చెల్లించినట్లతే వడ్డీ లేకుండా పన్నులు కట్టవచ్చని డిసెంబర్ తరువాత నుండి వడ్డీతో చెల్లించ వలసి వుంటుంది కావున పన్ను బకాయిదారులందరు కూడా అన్నీ రకాల పన్నులు ఈ నెలాఖరు లోగా తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించారన్నారు. అన్ని సచి వాలయాలలో పన్నుల వసూళ్ల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేశామని అంతే కా కుండా ఆన్‌లైన్, ఫోన్‌పే ద్వారా కూడా చెల్లించి మైదుకూరు పులపాలక సం ఘం అభివృద్ధికి అందరి తోడ్పాటు అందించాలని కోరారు.

## వాయిదా పడ్డ పించ నీటి సంఘం ఎన్నిక నేడే

సుండుపల్లి, డిసెంబర్16,ప్రభాతవార్త:

మండలంలో 14వ తేదీన జరగాల్సిన కూటమి నేతల మధ్య వర్గ విభేధాలు, కుమ్ములాటలు వలన వాయిదా పడ్డ పింఛా ప్రాజెక్టు నీటి సంఘం ఎన్నికలు రేపటి దినమున అంటే 17 డిసెంబర్ 2024న యధావిధిగా జరుగుతాయని, 11వ తారీఖున ఇచ్చిన నోటిఫికేషన్లో ఏ సమయాలయితే ఉన్నాయో అదే ప్రకా రంగా ఆ సమయం ప్రకారంగానే ఎన్నికల ప్రక్రియ ఉంటుందని పించ ప్రాజె క్టు ఆయకట్టుదారులైన అన్ని ఆరు టీసీల నుండి ఓటర్లు వచ్చి తమ ఓటును వినియోగించవలసిందిగా ఎలక్షన్ ఆఫీసర్ నాగేంద్ర నాయక్ తెలియజేసారు.

## నేడే, రేపు సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధనకై శిక్షణ

రాజుపాళెం, డిశంబరు 16, ప్రభాతవార్త.

మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అధేశాల మేరకు నేడు,రేపు సుస్థి రాభివృద్ధి లక్ష్యసాధనకై రెండు రోజులు శిక్షణాకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రమణారెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు మండలంలోని అన్ని గ్రామపంచా యితీ సర్పంచ్‌లు, అన్నిశాఖల మండలస్థాయి అధికారులు, గ్రామసచివాలయం లోని విఆర్ఓలు, సర్వేయర్‌లు, మహిళా పోలీసులు, విద్యుత్, వెటర్నరీ అసి స్టంట్‌లు, పాల్గొనాలని ఎంపిడిఓ తెలిపారు.

### ఉచిత ఆధార్ అప్డేట్ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోండి

పెద్దమండెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో రేపటి నడి 20వ తేదీ వరకు ఉచిత ఆధార్ కరెక్షన్స్ అప్డేట్ కార్యక్రమాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఆధార్ అప్డేట్ తప్పొప్పులను సరిచేసుకోవడానికి ఈనెల 17 నుండి 20వ తేదీ వరకు మండలంలోని కంచర్ల పెద్దమండెం సచివాలయాల్లో ఆధార్ నమోదు కార్యక్రమంలో చేపడతామన్నారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు స ద్వినియోగం చేసుకొని ఆధారాలు తప్పు పులను కొత్త ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు కల్చర్ల సచివాలయంలో పసురుద్దీన్ పెద్దమండెం సచివాలయంలో మంజునాథ ఆధ్వర్యంలో జరుగుతాయి అన్నారు. ఈ అవకా శాన్ని మండల ప్రజలు వినియోగించాలని కోరారు.

## ఎస్సారైటీ ఎంబిఏ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :



మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమ వారం వైజాగ్ చెందిన ప్రముఖ కంపెనీ టాలెంట్ ల్యాబ్ (బ్రింగ్ సక్సెస్ టుగెథెర్) వారు బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగాల కొరకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో కళాశాల నుండి ఎంబిఏ వి ద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సి పాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఎంపికలలో వినయ్ కుమార్, సంధ్య, సైఫుల్లా, దినేష్, గిరి, కౌసర్ నయీమ్, శరణ్య, అజీజ్ మహమ్మెద్, షేక్ గైబు న్నీసా, షేక్ అబ్దుల్లా మొత్తం పది మంది విద్యార్థులు ఎంపికైనట్టు వివరించా రు. ఎంపికైన వారికి 4 నుండి 7 లక్షల వరకు ఏడాదికి వేతనం ఇవ్వబడు తుంది అని టీ.పి.ఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజే శ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరికుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, ఎంబిఏ హెచ్ఓడి షబానాబి, అధ్యాపకులు ఉద్యో గాలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

వీరబల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



మండలంలోని డి. రాచపల్లి పంచాయతీ కల్లేవాండ్ల పల్లిలో వివో ఏ గ్రూపు సభ్యులు సేం ద్రియ వ్యవసాయం గురించి సోమవారం సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మే నేజర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. వివోఏ వీరాంజనమ్మ గ్రూపు సభ్యులకు ఘనజీవామృతము తయారు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం ఎక్కువైందన్నారు. యూనిట్ ఇన్చార్జి నారాయణ మాట్లాడుతూ రసాయన ఎరు వులు, పురుగు మందులు అవసరంలేని ప్రకృతి వ్యవసాయం దేశవ్యాప్తంగా కాంతులీనుతోందన్నారు. దేశీ ఆవుల పేడ, మూత్రాలతో జీవామృతం, ఘన జీ వామృతం వంటి సహజ ఎరువులను తయారుచేసి, సాగులో నాణ్యమైన దిగు బడులు సాధించవచ్చన్నారు. సిఆర్‌పి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ జీవామృతం రెండు రకాలు ఒకటి ఘన జీవామృతం మరొకటి ద్రవ జీవామృతం. ఆవు పే డ, మూత్రం, పప్పుల పిండి, బెల్లంలతో ద్రవజీవామృతాన్ని ప్రతి 15 రోజులకో సారి తయారు చేసుకొని వాడుకోవాలన్నారు. ఘనజీవామృతాన్ని అనుకూలమై న ఎండాకాలంలో తయారు చేసుకోవాలనీ తెలిపారు. భూసారం పెంపుదలలో పశువుల ఎరువు, వర్మీ కంపోస్టులకు ఇది చక్కని ప్రత్యామ్నాయంగా ఉపయో గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి శంకర్‌రెడ్డి, యూనిట్ ఇన్చార్జు లు ధన శేకర్, నారాయణ, న్యాయవాది రవీంద్ర, రూపా రైతులు పాల్గొ న్నారు.

# ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట




**రాయచోటి, డిసెంబర్ 16ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా, యువ జన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గాలివీడు రోడ్డు అర్చన విద్యాసంస్థలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ లు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే భాషలో బోధించి వారిని మంచి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇకనుంచి అలాంటి సమస్యలు కూటమి ప్రభుత్వంలో ఉండమన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చున్నారు. ఈమధ్య జరిగిన ఉపాధ్యాయుని మృతి సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వ వెంటనే స్పందించి బాధితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలా ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రభుత్వం ముందుండి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ఉపాధ్యాయులందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, ఆంజనేయులు నాయుడు, రాజశేఖర్, జయచంద్ర, వెంకటశివారెడ్డి, వెంకటసుబ్బయ్య, పిడిలు వీరాంజి, రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

**మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు విన్నవించే సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో పబ్లిక్‌గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం(పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిదిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపైన సబ్‌కలెక్టర్‌కు విన్నవించారు. ముఖ్యంగా రోడ్లు, నీటిసమస్య, భూసమస్యలపై ఫిర్యాదులు చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేటప్పుడు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. సమస్యను బట్టి ఆయాశాఖల అధికారుల ద్వారా గడువులోపు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదును బట్టి అర్జీదారుని ఎదుటే సమస్యను సంబంధిత అధికారుతో పరిష్కారానికి సబ్‌కలెక్టర్ చర్యలు చేపట్టారు. ప్రతి సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.

## పోలీస్‌స్టేషన్ స్థలానికి పెన్సింగ్



**కురబలకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామం కుమ్మర ప్యాక్టరీ వద్ద పోలీస్‌స్టేషన్ స్థలానికి పోలీసులు సోమవారం పెన్సింగ్ ఏర్పాటుచేశారు. అన్యాక్రాంతం కాకుండా జేసిబితో చదునుచేసి చుట్టూ పెన్సింగ్ వేశారు. ఇది ముంబై-చెన్నై జాతీయ రహదారి పక్కలో టమోటా మార్కెట్‌కు ముందు ఉంది. ఇది ఎంతో విలువైన స్థలం ఇక్కడ సర్వేనెంబర్ 363/1లో 2019లో అప్పటి రెవెన్యూ అధికారులు పదిసెంట్లు స్థలాన్ని పోలీస్‌స్టేషన్‌కు కేటాయించారు. ఈ స్థలానికి వెనుకవైపున స్థానిక నాయకురాలు డిష్ కుమారి గణపతి ఆలయాన్ని కట్టించారు. ఈ ఆలయానికి కూడా ముందునుంచి పోలీసులు దారి వదిలారు. ఆదివారం స్థానిక సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి గ్రామ పంచాయితీ నిధుల నుంచి సిసిరోడ్డు వేసేందుకు జేసిబితో చదును చేయించారు. ఇది వివాదస్పదమైంది. దీంతో సర్పంచ్‌తో పాటు ఆరుమందిపై పోలీసులు కేసు నమోదుచేయడంతో రిమాండ్‌కు తరలించారు. అభివృద్ధి చేస్తుండడంతో ఓర్వలేకనే తమపై పోలీస్ కేసులు నమోదు చేయించారని సర్పంచ్ తెలిపారు. రిమాండ్‌లో ఉన్న సర్పంచ్, స్థానిక నాయకురాలు డిష్‌కుమారి, సర్పంచ్ వర్గీయులను పలువురు పరామర్శించారు. ఈ కేసు తీరుపై పలువురు విమర్శిస్తున్నారు. ఓర్వలేకనే కేసున మోదు చేయించారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**రాయచోటి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి అన్నారు. రాయచోటి శివారు ప్రాంతాలైన చిన్న ముక్క పల్లి రింగ్ రోడ్డు నందు ట్రాఫిక్ సిఐ తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క వాహనాన్ని ఆపి బ్రీత్ అనలైజర్ పరీక్ష ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అలాగే రవి హాల్ నుంచి చెన్న ముక్క పల్లె రింగ్ రోడ్డు వరకు మైనర్లు మరియు యువకులు రాత్రి సమయాలలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారని ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని అలా మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మలకలవారిపల్లెలో రెవెన్యూ సదస్సు

**గోపవరం డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మండలవారిపల్లెలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగపరుచుకున్నారు. తాసిల్దార్ త్రిబువన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు ప్రధాన లక్ష్మన్నారు. రైతులకు ఏర్పడే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో రైతుల వద్ద నుంచి పలు సమస్యలతో కూడిన 18 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గపు నాయకులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి పీవీ సుబ్బా రెడ్డి ఆర్ఐ ఆదిలక్ష్మి వీఆర్వో మహేశ్వర్ రెడ్డి మండల సర్వే జోషి రాజు. సిబ్బంది రమణ సంజీవి భాష తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బియ్యం స్వాధీనం

**రాజంపేట, డి శం బర్,16, ప్రభాత వార్త**



ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా పంపిణీ చేసే 2 లక్షల విలువ చేసే 10టన్నుల చౌక బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా సోమవారం మన్నూరు సి. ఐ. మహ్మద్ ఆలీ తన సిబ్బందితో కలిసి పట్టుకొని స్వాధీనం చేసుకొని డ్రైవర్, క్లీనర్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగాపేద ప్రజలకు పంపిణీ చేసే చౌక దుకాణాల బియ్యాన్ని కర్నాటక రాష్ట్రంలో విక్రయించేందుకు ఎగుమతి చసేందుకు తరలిస్తుండగా సమాచారం మేరకు కడప చెన్నై బైపాస్‌రోడ్డు బోయిన పల్లి వద్ద కాపు కాసి తన సిబ్బందితో కలిసి పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు. పది టన్నుల బియ్యాన్ని వాటిని రవాణా చేసే వాహనంతో పాటు డ్రైవర్, క్లీనర్‌లను అదుపులోకి తీసుకొని వాటిని రెవెన్యూ అధికారులుకు స్వాధీనం చేసి వారిపై కేసు నమోదు చేసి వాటిని తరలించేందుకు ప్రయత్నం చేసే పరారైన అక్రమ వ్యాపారిని కూడా ఆరా తీసి అదుపులోకి తీసుకుంటామని సి. ఐ. తెలిపారు.

## 17మంది కోడిపందెంరాయుళ్లు అరెస్ట్

**మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ప్రత్యేకబృందం, తాలుకా ఎస్ఐ హరిహరప్రసాద్‌ల అధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 17 మంది కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. తాలుకా ఎస్ఐ హరిహరప్రసాద్ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. జిల్లా నుంచి వచ్చిన ప్రత్యేక బృందంతో చీకలుబైలు పంచాయితీ మేడిపల్లిలో నిర్వహిస్తున్న కోడిపందెలాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 17 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 12 కోళ్లు, 3 ద్విచక్రవాహనాలను, రూ.21900ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు

**- విచారణ చేపట్టిన ఒంటిమిట్ట సీఐ బాబు**



**సిద్దవటం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా ఎంపీ నిధులు రూ.6.50 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ హైస్కూలులో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న మినరల్ వాటర్ ప్లాంట్ కట్టడాలను కొంత మంది స్థానికులు అడ్డుకోవడంతో కాంట్రాక్టర్ సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను అడ్డుకున్న విషయంపై సోమవారం ఒంటిమిట్ట సీఐ టి.బాబు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు స్కూలు హెచ్‌ఎం శ్రీరాములతో విచారించి కొంత మంది స్థానికులపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి ఎస్సై శివప్రసాద్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి పీఎస్ తనిఖీ

**పెండ్లిమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌ను సోమవారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాల గురించి సీఐ చల్లని ద్వారా ఎస్సై మధుసూదన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు పూర్తి చేయాలన్నారు. యాక్షన్ గ్రామాల్లో నిఘా ఉంచాలన్నారు. యాక్షన్ గ్రామాల సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని గొడవలకు పాల్పడి చిన్న విషయాలకు జైలుపాలు కావొద్దన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై సత్వరం న్యాయం చేయాలి

**-జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు**

**కడప క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఫిర్యాదుదారులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సిఆర్‌టిలుగా గుర్తించాలి

**పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త ః**

గిరిజన సంక్షేమ గురుకులాల్లోని ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ, అధ్యాపకులను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా గుర్తించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం వారు జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు హరిత ఆధ్వర్యంలో కలెక్టరును కలిసి తమ బాధలను విన్నవించుకున్నారు. గత పదేళ్లకు పైబడి తాము గిరిజన సంక్షేమ గురుకులాలను నమ్ముకుని, మారుమూల ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. దేశంలో ఎక్కడా ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థ లేదని, గత ఏడు సంవత్సరాల నుంచి మాకు జీతాలు పెంచలేదని, ఔట్ సోర్సింగ్ నాన్ టీచింగ్ క్యాడర్ కంటే తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారన్న ఆవేదనను వ్యక్తం చేశారు. తమ న్యాయమైన మా సమస్యలను గిరిజన సంక్షేమ గురుకులం సెక్రెటరీకి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తెలియజేయాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేసుకున్నారు.

## భారతదేశ జీవనాడులు వీర జవాన్లు



**బద్వేల్, డిసెంబర్ 16 ,ప్రభాత వార్త;**

మన దేశాన్ని ఇతరులు అన్యాక్రాంతం కాకుండా, అనుక్షణం పరిరక్షించే వీర జవాన్లు దేశ జీవనాడులని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. విజయ్ దివస్‌ను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అమర జవానుల స్మారక స్థూపంవద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి మనదేశ సరిహద్దులను రక్షిస్తున్న వీర జవానులు మనదేశ జీవనాడులన్నారు.దేశాన్ని రక్షించే జవాన్లను, అందరికీ అన్నం పెట్టే రైతన్నను విస్మరించకూడదన్నారు. అనంతరం మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జీవి మనోజ్ కుమార్, మాజీ సైనికులు రామకృష్ణ, పెంచలయ్య విజయ్ దివస్ ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మాల్యాద్రి, గుమ్మల్ల శ్రీనివాసులు, జేమ్స్ క్రిస్టఫర్, గ్రేషియస్, మద్దిలేటి, రామిరెడ్డి , అలంగీర్ ,ఎన్ సిసి క్యాడేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలు నివారణ కొరకు ఎసియం పిచికారి



**పులివెందుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామములోని సుంకులమ్మ పేటలో దోమలు నివారణ కొరకు ఎ.సి.యం. పిచికారి చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్ రేటరీ తనిఖీ చేయడమైనది. ల్యాబ్ టెక్నీషియన్ నరేష్‌ను ఈ నెలలో ఏమైనా మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అయినాయా అని వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పనిసరిగా ప్రతి గ్రామాన్ని ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవాలని ఒకవేళ ఎవరికైనా జ్వరం ఉన్నట్లయితే మలేరియా మరియు డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని, మలేరియా కానీ డెంగ్యూ కానీ నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత సూపర్వైజర్‌కు మరియు వైద్యాధికారికి తెలియజేయాలని, ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయడమైనది. మరియు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో ప్రతి ఇంటిని సందర్శించి నీటి నిల్వలలో ఏమైనా లార్వా ఉన్నట్లయితే తొలగించడం కానీ లేక అబేట్ పిచికారి చేయాలని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు సువార్త, నిర్మల ఆశా కార్యకర్త శివ లక్ష్మి పాల్గొన్నారు.

## మైనింగ్ మాఫియాపై చర్యలు చేపట్టాలి



**పీలేరు డిసెంబర్ 16 ప్రభాతవార్త ః**

నియోజకవర్గం కె.వి.పల్లి మండలంలో ఉన్న అడివిపల్లి ప్రాజెక్ట కొండలలో అక్రమంగా తమిళనాడు కూలీల చేత మైనింగ్ చేయిస్తున్న మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, టి.ఎల్ వెంకటేష్,సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో లోతట్టు ప్రాంతం రెండు బలమైన కొండల మధ్య ఈ అడివిపల్లి ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందని 2వేల కోట్లు రూపాయలు పైగా ఖర్చు పెట్టిందని ఇంకా 260 కోట్లు ఖర్చుపెడితే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో1 లక్ష 80 వేలు ఎకరాలకు సాగునీరు అందుతుందని ,పీలేరు నియోజకవర్గంలో 69 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు పూర్త కావడానికి అవసరమైన నిధులు కేటాయించాలని పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్న కోరడం జరిగిందని తెలిపారు. దీని వలన ప్రాజెక్టుకు సపోర్టుగా ఉన్న రెండు బలమైన కొండలు నిర్వీర్యం అయిపోయి భవిష్యత్తులో ప్రాజెక్ట కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ప్రాజెక్ట కింద ఉండే గ్రామాలు మునిగి పోయే ప్రమాదం కూడా ఉందని అలాంటి ముప్ప జరగక ముందే అధికారులు స్పందించి మైనింగ్ మాఫియాపై చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట కొండలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, అంజనప్ప, రామ సుబ్బమ్మ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కృప వుంటే రాష్ట్రం సుభిక్షం

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

వెంకటేశ్వర స్వామి చల్లని చూపులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండా లన్నది తన ఆకాంక్షని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జమ్మూర్తి జగన్మోహన్రాజు అన్నారు. కలియుగ వైకుంఠ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లని చూపులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేలా దీవించాలని కోరుకుంటూ సోమవారం నాడు భానుమూర్తి శర్మ స్వామి తిరుమల మహా పాదయాత్ర సందర్భంగా కుక్కల దొడ్డి నందు 6000 మంది భక్తులకు భోజన అన్న ప్రసాదం చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఉన్నత స్థితికి ఎదగాలంటే తమ కృషితో పాటు దేవుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. అటువంటి కలియుగ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు అన్న ప్రసాదం అందించే భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి భక్తుడు సురక్షితంగా దేవదేవుని దర్శించుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఎంతోమంది భక్తులకు మార్గదర్శకుడిగా భానుమూర్తి శర్మ స్వామి చేస్తున్న పాదయాత్ర నిజంగా రాజంపేట ప్రాంత ప్రజలకు గర్వకారణమని ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని దైవ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఆర్.సతీష్ రాజు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు, తులసి నాగేంద్ర, రామ్మోహన్, శంకర్ స్వామి, ప్రసాద్ రాజు, శివకుమార్ రాజు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి



**చిన్నమండెం, డిసెంబర్ 16 ప్రభాత వార్త :**

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సచివాలయానికి వచ్చే సర్వీసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్న మండెం మండలంలోని గ్రామ సచివాలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో నూతన బోరుకు మోటార్ బిగించి నీటి సరఫరా చేయడం జరిగింది.

## అక్రమ కట్టడాలను సహించేది లేదు

**రాయచోటి, డిసెంబర్ 16ప్రభాత వార్త**



రాయచోటి పట్టణంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువఅబ్బవరం హరిజనవాడ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పట్టణంలో అక్రమ కట్టడాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీలో భూ అక్రమాలు, అక్రమ కట్టడాలు గతంలో అధికంగా జరిగాయని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా భూ ఆక్రమణలను నివారించి పేదలకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా అప్రూవల్ లేకుండా ఆరు అంతస్థుల అపార్ట్మెంట్లు కడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. గతంలో రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున వెలసిందని నేడు మాండవ్య నది ఆక్రమించుకొని బిల్డింగులు అపార్ట్మెంట్లు కట్టడం జరిగిందన్నారు. కొంతమంది బఫర్ జోన్ కూడా వదలకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి భవనాలు కట్టడం జరుగుతుందని ఇవన్నీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలామంది టాక్స్ కట్టకుండా ప్లాన్ అప్రూవల్ లేకుండా ప్రభుత్వ భూముల్లో బిల్డింగులు కట్టడం సహించేది లేదన్నారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే నదీ పరివాహక ప్రాంతాలలో కట్టడాలు కట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇలా చేయడం మంచిది కాదన్నారు. వర్షాలు బాగా పడి నదిపరివాహంపెరిగి బిల్డింగులు అపార్ట్మెంట్ లకు నష్టం జరిగి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించడం జరుగుతుందన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ నిర్వహణ

**కడప డిసెంబర్ 16 ప్రభాతవార్త**



కెయస్ఆర్ఎం కాలేజ్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారూ వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం మరియు డ్రోన్ చిత్రాలతో కృత్రిమ మేధస్సు ఉపయోగించి సాంకేతిక విప్లవం సాక్షిగా నిలుస్తున్న ఒక అద్భుతమైన వర్క్ షాప్‌కి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథిగా శ్రీ డాక్టర్ తి. ప్రకాష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, CSE డిపార్ట్ మెంట్, Dy Patil, deemed University, ముంబై, మాట్లాడుతూ డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పంటల పరిశీలన, వ్యవసాయ నిర్వహణ, ఆధునిక కాలంలో అధిక ఉత్పత్తి, ఆర్థిక సంవత్సరం ఖచ్చితమైన రైతు ఆదాయం పెంపు వంటి అనేక రకాల విషయాల మీద ప్రసంగించారు. మరొక గెస్ట్ ఆఫ్ హానర్ శ్రీమతి తీ. ఉజ్వల, విశిష్టమైన ఎడ్యుకేటర్, రీ జర్చేర్, TSEC ముంబై యూనివర్సిటీ, మాట్లాడుతూ డ్రోన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం: మల్టీస్పెక్ట్రల్ రైతులు తమ పంటల పరిస్థితిని వాస్తవ సమయంలో తెలుసుకోవడంతో, వ్యవసాయ రంగంలో తీవ్ర మార్పు సాధ్యం అవుతోంది "ఈ తాంత్రిక వర్కషాప్ రైతుల జీవితాలను మార్చగలదు. భవిష్యత్తు వ్యవసాయం ఇక్కడే ఉంది, అనీ అన్నారు ఈ కార్యక్రమంలో కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డీ, ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ. ఎన్. ప్రసాద్, ప్రోగ్రామ్ కన్వీనర్ హెచ్ఓడీ డాక్టర్ విజయ కిషోర్, కన్వీనర్లు డాక్టర్ డీ. అరుణ్ కుమార్ మరియు ఎం.ప్రభాకర్, మరియు వివిధ రాష్టలనుంచి వచ్చిన అధ్యాపక బృందం.

## మార్గశిర మాసంలో శివారాధన ఎంతో పవిత్రం

**వాల్మీకిపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త ః**



మార్గశిర మాసంలో ఆరుద్ర నక్షత్రం రోజున ఈశ్వరారాధన ఎంతో ముఖ్యమైనది. అందులోను సోమవారము శ్రీ స్వామివారికి చాలా ప్రీతికరమైన రోజు మన పూర్వజన్మ ఫలితముగా ఈనెల 16వ తేదీ పైన తెలిపిన విధంగా మార్గశిర మాసం, ఆరుద్ర నక్షత్రము, సోమవారం రావడం మనము చేసుకున్నటువంటి పుణ్యము. ఈ రోజున ఈశ్వరారాధన ఉదయాత్ పూర్వం అనగా సూర్యోదయమునకు ముందుగానే విశేషమైనటువంటి బ్రహ్మ సూత్రం కలిగిన శివాలయములో ఎవరైతే రుద్రాభిషేకము చేయించెదరో వారు కోరిన కోరికలు తీరుతూ సకల విధములైనటువంటి దోషములు ఎన్నో జన్మల అమంగళములు తొలగిపోవునని మనకు పురాణములు,, పెద్దలు చెప్పినారు. ఈ అవకాశమును పురస్కరించుకొని మన దేవాలయములో గల బ్రహ్మ సూత్రము కలిగిన శివలింగమునకు తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ స్వామి వారికి విశేషమైనటువంటి ద్రవ్యములతో రుద్రాభిషేకములు జరుగును. కావున భక్తాదులు ఆలయమునకు విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు తీసుకోవలసినదిగా ఆలయ అర్చకులు శీనాస్వామి భక్తులకు సూచించారు.

## బైరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

ధనుర్మాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అనీల్‌స్వామి స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. ఆంధ్రా కర్నాటక ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి భక్తి శ్రద్దలతో పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించారు. బజారు వీధిలో వెలసిన వాలీశ్వరస్వామి ఆలయంలోఆలయపూజారి తిన్నిలిస్వామి ఆలయం శుద్దిచేసి స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరిగింది. భక్తులకు స్వామిదర్శనం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

